విస్తృతంగా తనిఖీలు.. నగదు సీజ్

కందకుర్తి చెక్ పోస్టు వద్ద రూ. 2లక్షల నగదును పట్టుకున్న సీఐ శ్రీనివాస్‌రాజ్, ఎస్సై ఉదయ్‌కుమార్

జక్రాన్‌పల్లి/ధర్పల్లి, అక్టోబర్ 30: ఎన్నికల నేపథ్యంలో ముమ్మరంగా తనిఖీలు కొనసాగుతున్నాయి. పలుచోట్ల ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును అధికారులు సీజ్ చేశారు. జక్రాన్‌పల్లి మండంలో ఓ వ్యక్తి వద్ద రూ. 76,800 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ధర్పల్లి మండలకేంద్రంలో ఎంపీడీవో లక్ష్మణ్ వాహనాలను తనిఖీ చేశారు.

రూ.రెండున్నర లక్ష నగదు పట్టివేత

మాక్లూర్, అక్టోబర్ 30: మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన రావుల చంద్రకరణ్ సోమవారం సాయంత్రం బైక్‌పై రూ.రెండున్నర లక్షలతో నిజామాబాద్‌కు వెళ్తుతుండగా మాక్లూర్ శివారు ప్రాంతంలోని బాపూజీ కాలనీ వద్ద పట్టుకున్నట్లు ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. డబ్బులకు ఆధారాలు చూపకపోవడంతో ఐటీ అధికారులకు అప్పగించి అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

రూ.2.లక్షల నగదు స్వాధీనం

రెంజల్, అక్టోబర్ 30: మండలంలోని కందకుర్తి అంతర్రాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద సోమవారం సాయంత్రం రూ. 2లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్‌రాజు, రెంజల్ ఎస్సై పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. కందకుర్తి గ్రామానికి చెందిన తాహేర్‌బేగ్ బొలేరో వాహనంలో ధర్మాబాద్ వైపు వెళ్తుండగా తనిఖీ చేశామని, ఆధారాలు లేకుండా రూ.2.లక్షల నగదును తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని నిఘా విభాగం అధికారి వెంకటేశానికి అప్పగించామని ఎస్సై తెలిపారు.

ఫ్లయింగ్‌స్కాడ్ ఆధ్వర్యంలో ..

మోర్తాడ్, అక్టోబర్ 30: ఫ్లయింగ్‌స్కాడ్ ఆధ్వర్యంలో మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి మండలాల్లో వాహనాల తనిఖీ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఫ్లయింగ్‌స్కాడ్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్‌సిబ్బంది అవసరమైన చోట ఆగి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. సోమవారం మోర్తాడ్ మండలంలో జాతీయరహదారిపై పలుచోట్ల వాహనాల తనిఖీ చేశారు.

పేకాట స్థావరాలపై దాడులు

నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 30: సీపీ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ బృందాలు నగరంలోని మూడుచోట్ల పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించాయి. ఐదు, ఆరో టౌన్ పోలీస్ స్టేషన్ల ఏరియాల్లో గుట్టు చప్పుడు కాకుండ పేకాట అడ్డాలు నడుస్తున్న సమాచారం తెలియడంతో ఏకాదాటిగా దాడులు నిర్వహించారు. ఐదో టౌన్ పరిధిలోని ఖిల్లా గోశాలరోడ్డు, ఆరో టౌన్ పరిధిలోని ఆటోనగర్ నయాబ్రాడ్జి, అర్సపల్లి ప్రాంతాల్లో దాడులు చేశారు. 24 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి మొత్తం రూ.84వేల 710 నగదుతో పాటు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు, సీఐలు అంజయ్య, అజయ్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రైన్‌లో సోదాలు.. స్ఫటిక, బెల్లం స్వాధీనం

నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 30: నిజామాబాద్ రైల్వే పోలీసులతోపాటు ఆర్‌పీఎఫ్, ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తంగా నాందేడ్ నుంచి విశాఖకు వెలుతున్న ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో సోమవారం తనిఖీలు నిర్వహించారు. సుమారు 16 సంచుల్లో రూ. 3లక్షల 6వేల 400 విలువ చేసే 766 కేజీల బెల్లంతోపాటు రూ. 2,450 విలువైన 98 కేజీల స్ఫటిక లభించినట్లు ఎస్సై తాహూ నాయక్ తెలిపారు. వాటిని సీజ్ చేసి ఎక్సైజ్ అధికారులకు అప్పగించిన్నట్లు చెప్పారు.

ఆర్మూర్ మండలం ఫత్తేపూర్‌లో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

ఊట్‌పల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా

అభివృద్ధిని చూసి ఆదరించండి

- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి
- ఫత్తేపూర్, కోమన్‌పల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్ర
- జిల్లాలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్మూర్, అక్టోబర్30: అభివృద్ధిని చూసి ఆదరించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి కోరారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా సోమవారం ఆర్మూర్ మండలంలోని ఫత్తేపూర్, కోమన్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ద్విచక్ర వాహన శ్రేణితో ఫత్తేపూర్ చేరుకున్న జీవన్‌రెడ్డికి యువకులు, గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. జీవన్‌రెడ్డి గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో పేదలకు వరమని, దీనిని ఓటర్లకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రూ.3వేల కోట్లతో ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఆర్మూర్‌లో 17 వివిధ కులాల సంఘాలకు ఫంక్షన్ హాళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఇంటింటికీ మిషన్ భగీరథ తాగునీటిని అందిస్తున్నామని, రూ.120కోట్లతో ఫత్తేపూర్-చేపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాధించామన్నారు. అభివృద్ధి ఇంకా ముందుకు సాగాలంటే తనను మళ్లీ గెలిపించాలని జీవన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి, ఫత్తేపూర్ సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మి, ఎంపీటీసీ హన్మాండ్లు, బీఆర్ఎస్ నాయకుడు వజ్రంరెడ్డి, కోమన్‌పల్లి సర్పంచ్ నీరడి రాజేశ్వర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

బోధన్ రూరల్, అక్టోబర్ 30: వచ్చే నెల 30న జరగనున్న అంసెబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని బోధన్ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా పిలుపు నిచ్చారు. బోధన్ మండలంలోని ఊట్‌పల్లి, అమ్దాపూర్, బెల్లాల్ గ్రామాల్లో ఆమె గడగడపకు బీఆర్ఎస్ పార్టీ ప్రచారం కార్యక్రమాన్ని పరిశీలించారు. బోధన్ ఎమ్మెల్యే షకీల్‌ను ముడోసారి భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణగుప్తా, పార్టీ మండల కార్యదర్శి సిర్ప సుదర్శన్, వినోద్‌నాయక్, బలరాం, ఆస్రర్, నాయకులు పాల్గొన్నారు.

నగరంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇంటింటి ప్రచారం..

ఎడపల్లి, అక్టోబర్ 30: మండలంలో బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకున్నది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. మండల కేంద్రంలో ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా షకీల్ ఆమేర్‌ను గెలిపించాలని కోరారు. జంలంలో ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు.

జంలంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్, కార్యకర్తలు

నందిపేట్ మండలంలో..

నందిపేట్, అక్టోబర్ 30 : మండల కేంద్రంతో పాటు బజార్ కొత్తూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, ఉపసర్పంచులు కొత్తూర్ భరత్, ముత్యం, నాయకులు మహేందర్, భజరంగ్ పాల్గొన్నారు.

బజార్ కొత్తూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నగరంలో ప్రచారం

ఖిలీల్‌వాడి, అక్టోబర్ 30: నగరంలోని అన్ని డివిజన్లలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జిలు సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, నగరంలో గణేశ్‌గుప్తా చేపట్టిన అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసి అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తాను గెలిపించాలని కోరారు.

PAPER (PUBLIC) NOTICE

To
Mr. Shaik Ahmed S/o. Shaik Ismail, Aged Major, Owner of Auto Trolly bearing No.AP 25 X 2710, R/o. H.No.11-1-807, CSI Colony, Kanteshwar, Nizamabad.

Sub: Take Notice in CRP.No. 2860 of 2022 on the file of the Hon'ble High Court at Hyderabad …Reg.

That my client Mr.Mayawar Ramesh has filed the above Civil Revision Petition, to set aside the order dt. 10.11.2022 passed in I.A No.1134 of 2022 in O.P. No.496 of 2018 on the file of I Addl. District Judge, Nizamabad and consequently allow the I.A.No.1134 of 2022. That the matter came up for admission on 13.12.2022 and the Hon'ble Court was pleased to grant interim stay and also permit me to take out personal notice on the respondents. That I taken personal notice on you but the same was returned un-served with an endorsement "Addressee Left Without Intimation", that in view of non-service of notice, the Hon'ble High Court was pleased to permit the petitioner to take notice by way substitute service vide its order dt: 04.10.2023 passed in I.A.No. 1 OF 2023 in CRP.No. 2860 of 2022and posted the matter on 08.11.2023for your appearance either through counsel or in person.Hence this Notice.

Sd/- AKKAM ESHWAR, Advocate
Flat No. 402, Sai Krishna Residency
H.No.2-3-70/69, Amberpet, Hyderabad
Phone: 9848822310.
email: akkameshwar @ gmail.com

మీడియా ప్రతినిధులకు పోస్టల్ బ్యాలెట్ : కలెక్టర్

నిజామాబాద్ స్పోర్ట్స్, అక్టోబర్ 30 : ఎన్నికల కమిషన్ మీడియా పాసులు కలిగిన జర్నలిస్టులకు కూడా ఈసారి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టర్ రాజీవ్‌గాంధీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం నవంబర్ 7వ తేదీలోపు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఫారం-12 (డీ)ని సమర్పించాలని స్పష్టం చేశారు. డీపీఆర్వో, నోడల్, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలతోపాటు ఎన్నికల సంఘం పోర్టల్ నుంచి కూడా ఫారం డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ఆర్వో కార్యాలయానికి వెళ్లి ఓటు వేయాల్సి ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రంలో ఓటువేసే అవకాశం ఉండదని స్పష్టం చేశారు.

మేకలకు పీపీఆర్ టీకాలు

సిరికొండ, అక్టోబర్ 30 : సిరికొండ మండలం కొండూర్ గ్రామంలో 565 గొర్రెలు, మేకలకు సోమవారం పీపీఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి బాబూరావు మాట్లాడుతూ.. జీవాలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు.

బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారం చేస్తే సహించం

నవీపేట, అక్టోబర్30: బోధన్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనం ఎల్లం తన స్వార్థం కోసం పార్టీలు మారుతూ బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నాడని, తీరు మార్చుకోవాలని ఎంపీపీ సంగెం శ్రీనివాస్, బీఆర్ఎస్ దళిత సంఘాల ప్రతినిధులు తెడ్డు పోశెట్టి, నీరడి బుచ్చన్న హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీపీ సంగెం శ్రీనివాస్, బీఆర్ఎస్ దళిత సంఘాల ప్రతినిధులు తెడ్డు పోశెట్టి, నీరడి బుచ్చన్న విలేకరులతో మాట్లాడారు. గతంలో బోధన్ మున్సిపల్ సీటును జనరల్ కేటగిరీకి కేటాయించినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని పార్టీలో దళిత నాయకుడిగా కొనసాగుతున్న ఎల్లంకు చైర్మన్ పదవి కట్టబెట్టారని గుర్తు చేశారు. ఆయన బీఆర్ఎస్ పార్టీని వీడి వెళ్లినా తమ పార్టీకి నష్టమేమీ లేదని అన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్, బీఆర్ఎస్ దళిత సంఘాల నాయకులు

బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో దళిత సంఘాల ప్రజాప్రతినిధులు బత్తూర్ సాయిలు, బేగరి జనార్దన్, గౌరు రాజు, రమేశ్, ఈర్నాల స్వామి, రవి, మానికోళ్ల పోసాని తదితరులు పాల్గొన్నారు.